# చరమాంకం

అనంత నాగేశ్వర్రావు వ్యాధిముదురుతున్నదని అతనికి తట్టింది. నెప్పికితోడు రక్తపోటు అందు కున్నది వ్యాధిని యెదుర్కొనే శక్తి శరీరంలో సన్నగిలుతున్నది, లోపలున్న జీవుడు రోగాన్ని జయించాలని చూస్తున్నాడు వ్యాధికితోడు అధిగూడావచ్చింది అనంత్ తన అంతరాత్మతో శక్తి కొద్దీ పోరాడుతాడు తప్పులు ఒప్పుకోడు, అంతరాత్మ నవ్వుతుంది.

ఒప్పుకోకపోయినా తప్పించుకోలేవు జీవా! పాతవ్యాధులు తిరగబడి పైకివచ్చినట్టు దుష్ఫలితాలూ వదలవు జీవా? హిమాలయజైసీ భూల్ అని జాతికివిముక్తి తెచ్చిన మహానుభావుడే ఒప్పుకున్నాడ నువ్వనగా యెంత? అని నవ్వింది అంతరాత్మ

అనంత్ యేహ్యభావంతో చూశాడు అంతరాత్మవంక, బాధాకరమైనవి గుర్తుచేయరాదని తెలియదూ? కల్పరేది నీకూ? అసలుబుద్ధివున్నదా అని? విసుక్కున్నాడు కసిరాడు,

నీకున్నదా అని నేనడుగుతున్నా కావాలని రక్షణకోసం తోడుకోసం, నాదీ అనే ప్రాణివుండాలని తెచ్చుకున్న మనిషిని అణిచిపెట్టి వుంచటం యెటువంటిపని? బుద్ధిలేని పని కసీకక్షా బయులు దేరి అవకాశం దొరికినప్పుడల్లా, అన్నివిధాలా నీమీద ఆధారపడివున్నదనిలోకువై, బాగా నొవ్వనాడుతూ, గేలిచేస్తున్నావే బుద్ధి అలా చేయరాదని చెప్పటంలేదూ? లేదన్న మాట అని అంతరాత్మ పకాపకనవ్వి మాయమైంది జీవుడు కళ్లు మూసుకుపడుకున్నాడు, రాత్రిఅయింది, ఆహారంతీసుకునే వేళ యేమితినాలీ? అని ఆలోచిస్తున్నాడు.

కంప్లాన్ తీసుకుంటారా, పెరుగూ అన్నమూః అన్నం విడిగా మెత్తగా వండాను.

అనంతం కళ్లువిప్పాడు, నెప్పిసలవరిస్తున్నది. యేమి తినాలని ఆరాటపడతాడో అవితినలేక పోతున్నాడు అసలుతగి నంత ఆహారమే లోపలికి పోవటంలేదు యెదురుగానించున్న విజయనిచూచాడు.

కంప్లాన్ పట్రా

తెచ్చింది లేచికూచునేందకు సహాయపడింది. గ్లాసు అందించింది. తాగాక గ్లాసుతీసి కెళ్లాల కిందపుంచితే కాలుతాకి పగిలిపోవచ్చు బల్లమీదుంచినా చెయ్యితాకి కిందబడిపగిలి పోవచ్చు,

ముందస్తు బెయిల్లాగా. ముందు జాగ్రతలు తీసుకో లేదని తప్పపడతాడు అనంతం యేదో ఒకతప్పు కనబడుతూనే వుంటుంది.

అనంతానికిచుట్టూ మనుషులుండాలి వాళ్లుఫూల్స్ అయినా ఫరవాలేదు వెకిలిమనుషులైనా ఆనందిస్తాడు ఒంటరిగా గదిలో పడుకోలేడు-

రెండోది తననందరూ పరిశీలించాలి మెచ్చుకోనాలి, అప్పుడుతాను గిర్హోహిలాగా మాట్లాడు తాడు,

స్నేహితులూ రావటంలేదు వారూ వృద్ధులైనారు

నువ్వు అందర్నీ చూసి రావాలి మరీ యెక్కడికీ వెళ్ల కండా పగపున్నట్లు అలాయింటోనే పాతుకుని వుండటం బాగా లేదు,

నాకు వగలేదు. ద్వేషమూలేదు యెక్కడి కెళ్ళినా పని తగిలిస్తారు అవమానిస్తారు అందుకని వెరుస్తాను అదిసగయెట్లా అవుతుంది మొదట ప్రేమలేదుగనక దానిస్థానే ద్వేషమూరా లేదు డబ్బుకోసమే మీవద్దచేరాను అని వెళ్లబోయింది

వెళ్లకు అన్నాడు నిలబంది

ఇప్పుడు నిన్నెవవరూ యేమీ అనరు, పనితగిలించరు నువ్వువెళ్లాలి అందర్నీ చూసిరావాలి

అడుగో చూశారా! మీరన్నదాంట్లోనే, యిప్పుడనరు అంటే యిదివరకన్నారని అర్థం వచ్చింది దేవుడనుకూలించగా స్వంత యింట్లోవున్నావని సంతోషిస్తున్నాను మావాళ్లు ఆచారవంతులు నీవుమడి మైలలూ మర్యాదలూ ఆచారాలా లేనిదానివి మాట పడతావేమో కాసినిరోజులు పుట్టింటి కెళ్ళు మావాళ్ళు వెళ్ళి పోయిన తరవాత వత్తువుగాని అని పంపేవారు మీరు ఇప్పు డలా అనేవీలులేదని సంతోషిస్తున్నా అదికాస్త తుడిచేస్తున్నారే అని వాదించటం నొప్పించటం యిష్టంలేక విజయ వెళ్లి పోయింది గ్లాసుకిందవుంచాడు, విసుగుపుడుతున్నది నెప్పి వల్ల మంచి నిద్రావట్టదు చిన్నచప్పుడుకే మెళుకువవచ్చే స్తుంది ఉండుండి యెగశ్వాస వుడుతున్నది రోజుల్లోకొన్నిం దెమో అనుకున్నాడు,

రాత్రిపది దాటింది ఇల్లు నిశ్శబ్దగా వున్నది. విజయ అన్నంపెరుగు స్పూనుతో కలిపిదానిలో మామిడిపండు రసం కలిపి స్పూనువేసిగిన్నె తెచ్చి బల్లమీదుంచింది, మంచినీళ్ల గ్లాసూ,

కళ్లు సరిగా కనబడటంలేదు. అలైటుచాలదు! కళ్ళ జోడున్నా అక్షరాలు తెల్లగా అలుక్కుపోతూ కనబడటంలేదు

యే దైనా చదువు నింటూ నిద్రపోతాను అన్నాడు కూచుని గెన్నె అందుకుని తినసాగాడు.

విజయబాగా అలిసిపున్నది. భోజనాలైనై అన్నీ సద్ది నిద్రపోవాలని చూస్తున్నది.

విధిలేనట్టు భాగవతం తెచ్చి జనమేజయుని కథలో సర్ప యాగం చదువుతూ కూచున్నది.

ఆస్తీకుడు సర్పాలకు మేనల్లుడు వాసుకి అనంతుడు బాగా ప్రోత్సహించి ప్రోద్బలంచెసి, పంపగా సర్పయాగం ఆపించివేయాలనివచ్చాడు యాగం జరుగుతుండగా దానాలు చేయాలి. ఆస్తీకుడు బ్రాహ్మణ వటువు.

రాజైనజనమేజయుడు లేచివచ్చి, ఆస్తీకునకర్ఘ్యపాద్యా దులిచ్చి కూచోబెట్టి యేమికావాలి బ్రాహ్మణవటూ! అని అడి గాడు.

రాజూ? సర్పయాగం ఆపి వేయాలి అదేనాకు కావాలి కావాలి నీతండ్రి తక్షకుడనే పాముచే చంపబడి నాడనివిని పగచే సర్పయాగం మొదలెట్టావు

అదివగగాదు బ్రాహ్మణవటూ! తండ్రిఋణం తీరుస్తు న్నాను స్వామీ!

అవునను కుందాము రాజా లక్షల్లోపాములు చచ్చినానా పనికిరానివి.చెత్తా, చెదాదం, దుష్టులుచచ్చారు. ఇంకయాగం ఆపటం వివేక ఇంకాయాగల సాగిలచావనుకో నీమీదనాగజాతి మళ్లాపగబట్టే అవకాశంయిస్తున్నవన్న మాట దీనికంతువున్నదా?

బాగా ఆలోచించు, నేనుమొదటే రాలేదు. నీవడిగవునించాలి, ఇక శాంతించాలినీవుయాగం ఆపను అన్నా శాపమివ్వను వెళ్లిపో తాను నిశ్రేయస్సునమస్సులో వుంచుకునే యాదానం వట్ట వచ్చాను? అగిలేచాడు ఆస్తీకుడు.

కూచోండిస్వామీ; ఇస్తాను అన్న తర్వాత యిచ్చితీరాలి ఇపుడేయాగం ఆపివేయిస్తున్నాను మీకు మంత్రపూర్వకంగా వాగ్దానం యిస్తానుకూచోండి రిక్తహస్తాలతో, నొప్పించబడిన మనస్సుతో బ్రహ్మణుని వంపగూడదు అదిరాజ లక్షణంకాదు అనిలేచాడు జనమేజయుడు

అనంత్ నిద్రకళ్లు విప్పిఅడిగాడు

మరింత పెద్ద విషయాలుచదివిగూడా, చెప్పగలిగిగూడా ఆచరించవేం? పగబట్టావేం? యెవర్నియెందుకు చూచిరావు? నీకుతెలియకపోతే నే చెప్తున్నాగా?

మీరూ చెప్పేది సబబుగాలేదు నాదిపగగాదు ఆత్మరక్షణ చేసుకుంటున్నాను మీరూ మీవాళ్లే పగబట్టి నీవు మాఅబ్బాయితో యెలా సుఖపడగలవోచూస్తాము అని స్వేచ్ఛగావచ్చి, నొవ్వనాడుతూ, కించపరుస్తూ, డబ్బు బాగా వదిలించి కావాల్సినవన్నీ కొనిపించుకుని రైలుఛార్జీలు వడపీక్కుకి వెళ్లారు. మీరేమో, వాళ్లట్లా వెళ్ళగానే, మావాళ్లూ మంచివాళ్లు గదూ, నీతోకలుపుగోలు తనంగావుండి మెచ్చివెళ్లారు నావాళ్ళు కల్చర్‌గలవాళ్లు నీవే కుళ్లు గుణాలు అన్నారు పడివూరుకోక యేమన్నారో వివరించాననుకోక. అట్లాచేస్తారనుకోలేదు అని నవ్వేసి, స్నేహితులతో వెళ్ళిపోతారు అని భాగవతం మూసి

పుస్తకాల షెల్ఫ్‌లో వుంచి వెళ్లిపోయింది. కళ్లుమంటలుపెడ్తూ యెర్రబడ్డాయి మధ్యాహ్నమూ నిద్రలేదు. అతిథులను మెప్పించటంతో సరిపోయింది.

పొద్దునతొమ్మిది గంటలైంది యేమి తినగలడో చెప్పాడు తాజాగా చేసియివ్వాలిట మెత్తని మినపగారెలు నాలుగు వేడివి, చల్లవి పాలగ్లాసూ! మంచి నీళ్లూ డైనింగ్.టేబిల్ మీదుంచి వెళ్లబోయింది విజయ టేబిల్ ముందున్నాడు అనంత్

జగదీశ్వరి అలా అయిపోవటానికి నేనేకారణమా? అలా కూచో నేను తినగానే యివి తీసేయాలి అన్నాడు అనంత్ చేతులు తుడుచుకుంటున్నాడు.

తెల్లారుతూనే అయిదింటికిలేచి, పని ఆమెను. పాలు పిండిపోసిన పావయ్యను పంపేప్పటికి అరున్నర తర్వాత యింటిపని పిల్లలసంగతి అతిథీ సహనం చచ్చి పోతున్నది. నవ్వుతున్నదిగానీ. లోపలరవులుతున్నది. అంటే మీవుద్దేశ మేమిటి? నావేపు వాళ్లు చాలా చెడ్డవాళ్లని నాచేత చెప్పించా లనా? మీవాళ్లూ యిలాగే అన్యాపదేశంగా, హాస్యాలాడుతూ అడిగారు వారికోర్కెతీరిస్తే చాలా సంతోషించారు, అన్నది.

యేమని అడిగారు? అన్నాడు మెల్లిగా తినసాగాడు యెదురుగానిలబడి వాదిస్తున్నా కాలందొర్లిపోతుంది అను కున్నాడు.

నవ్వుమొహంతోనే జవాబిచ్చింది. సినిమాకు తీసికెళ్ళి వినోదం కలిగించక డబ్బు మిగుల్చుకుంటున్నావు గనక, మీ

వాళ్ళను కడిగితే వింటాము అనడిగారు కడిగాను నావాళ్ళ అవి
వేకం అవినీతీ, ధనాశా, తొందరపాటూ చెప్తుంటే విరగబడి
నవ్వారు మీవాళ్ళు అలాగా మిమ్మల్ని కాకావంట్టేందుకు మీ
వాళ్లుగానీ, స్నేహితులుగానీ రావటంలేదు కనకనేనే అపని
చేయాలా? అలాగేచేస్తే ఈయింట్లో వుండదలచుకున్నందుకు,
మీకు కావాల్సినవి చేసిపెట్టాలనుకున్నందుకు యిదీచేయాలన్న
మాట ఆపని గతంలో చాలాసార్లు చేశావండీ మీవేవంతా గొప్ప
వాళ్లా. ఔదార్యం, వివేకం, కల్చరూగలవాళ్లు అనీ, నావే
వంతా చెత్త అని చాలాసార్లు చెప్పాను కానిమీకు తృప్తిలేదు
లాగా వున్నది

యేదడిగినా నీకు కోపమెందుకొస్తుందీ? ఆవేశపడతావేం
శాంతంగా వుండలేవూ?

వుండ స్తేనా? వుడికించి వినోదించటం యిష్టం?

యెట్లావుడికించానూ? అనిదీర్ఘం తీశాడు విజయ వాగు
తుంటె నెప్పి తెలియటంలేదు గారెలుతినటమైంది! పా..
కాగాలి,

ఆత్మ బంధువు, రక్తసంబంధంగలదీ, క్రోధమూ
అసూయా ద్వేషమూ పెంచుకుని, జీవితం పాడుచేసుకుని,
పూజనీయురాలు కాపటంపోయి, పనికిరానిదై, వ్యర్థజీవితం
గడిపి, పోయింద మీరు మంచి చెపితే ఆచరించలేదు సరిగాదా
మీరు తనకు దాసుడుగావాలని పట్టుదల పెంచుకున్నది, ఫలిం
చలేదు యెందువల్ల? మీదాయాది బంధువులాగా నేర్పూ
వోర్పూ, దయానిదానమూ, చెప్పేది వినిపించుకుని ఆచరించ
టమూ, తనకోరికనేర్పుగా నేరవేర్చుకోటమూ చేయలేక
పోయింది నిర్లక్ష్యం తలబిరుసూనూ మంచి చెప్పేవాడి మీద
గురి వుంచుకోటం చేయలేదు మీకుచాలా కల్చర్వున్నది గనక

ఆమనిషిని వీధిన వడేయలేదు. ఆమెకర్మ ఆమే అనుభవించు తుంది. మీరుకారణ మెట్లా అయినారు? మీకు కావాల్సింది చెప్పాగా? నాకు కావాల్సిన విషయం మీరెత్తారా? నేనడిగినవి చేయలేకపోయానని మీకువిచారమే లేదు.

మీ అందర్నీ చూడాలనీ నావాళ్లనీ అనుకుని మీగడపలో కొస్తే డబ్బు కోసంవచ్చావా? అప్పుడే అయిపోయిందీ? అని డబ్బు చేతబెట్టి బండిపిలిచి యెక్కించితోలేశారు, బండివాడు మీదొడ్లో కాపరముంటున్నవాడే డబ్బు ఆబండివాడిద్వారా తిప్పి కొట్టానని, అహంపెరిగిపోతున్నదని దూషిస్తూ ఉత్తరం వడేశారు! పురుషుడివైనాకాదా, స్త్రీని అడిచివుంచానాలేదా అని చూసుకుంటూవుంటారు. ఆలా రేగి పోయి విజయ. పాత వ్యాధులు తిరగబెట్టినట్టు, పాతికేళ్ల నాటి విషయాలన్నీ గుర్తు చేసింది కళ్లనిండానీళ్లిచిమ్మిసై సంబాళించుకున్నది.

సారీ అని ఖాళీ ప్లేటూగానూ అందుకుని వెళ్ళిపోయింది అనంతం అర్ధంలేని చూపుచూస్తూవుండిపోయాడు.

దొడ్లో ఒక్కతే కూచుని విజయ వెక్కి వెక్కి యేడిచింది. ఆయొబ్యాధి తీవ్రమై యేమిమాట్లాడుతున్నదీ తెలియదేమో ఆవ్యాధి మెదడుమీద పని చేస్తుందేమో వత్తిడి తెస్తుందేమో! అనుకుంటూ బకెట్లో నీళ్లు మొహం మీద ఉపకుండాచల్లుకున్నది. కన్నీళ్ళు ఆనీరుతోకొట్టుకు పోయాయి.

అయ్యో! యిన్నాళ్లూ సహించి యిప్పుడు దెప్పట మెందుకూ బాధకలిగించటమెందుకూ దెప్పుకు, అవన్నీ గుర్తు చేయకు అంటూనే వున్నారు అని యేడిచింది విజయ.